తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం,10.05.2024 పేజీలు : 08
Follow :

# వంశీకృష్ణదే విజయం

- 13న జరిగే ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించాలి
- రామగుండం బి-పవర్‌హౌస్‌ను 800మెగావాట్లకు పెంచుతాం
- సింగరేణి కారిడార్ చేస్తాం: ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబ.



**గోదావరిఖని, మే 9, (జనంసాక్షి) :** 13న జరిగే ఎన్నికలో పెద్దపల్లి పార్లమెంటు బరిలో ఉన్న గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.గురువారం రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి మాట్లాడారు. రామగుండం బి-పవర్‌హౌస్‌ను 800మెగావాట్లకు పెంచుతామని తెలిపారు.సింగరేణి సంస్థను కారిడార్ ఏర్పాటు చేస్తామన్నారు.13న జరిగే ఎన్నికలో ఓటర్లు బాగా ఆలోచించాలన్నారు. యువకుడు..పనిచేయాలనే తపన ఉన్న వంశీకృష్ణను గెలిపించాలని సూచించారు.సామాజిక స్పృహ ఉన్న ఓటర్లు ఖచ్చితంగా గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తారన్నారు.బీజేపీ విషయానికి వస్తే..ఇప్పటికే రెండు దఫాలుగా గెలిచిందన్నారు.తిరిగి మరోసారి గెలిస్తే రాజ్యాంగాన్ని తిరిగి రాస్తామని అంటున్నారని పేర్కొన్నారు.ఇది ఎంతవరకు సహేతుకమన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసింది తిరిగి రాయడం ఏంటన్నారు .1959లో బీజేపీ కార్యాలయాల ముందు రాజ్యాంగా ప్రతులను చింపివేసిందన్నారు. దేశంలో అసమానతలు తొలగించడానికి ప్రయత్నం చేయాలి కానీ.. రాజ్యాంగాన్ని మార్చుతామని అనడం బీజేపీ అవివేకానికి నిదర్శనమన్నారు.10 సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏం చేసిందని ప్రశ్నించారు. గతంలో పీవీ నర్సింహారావు, మన్మోహన్‌సింగ్ వేసిన బాటలోనే నేడు బీజేపీ పయనిస్తుందన్నారు.కొత్తగా చేసిందే మిలేదని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.15 సంవత్సరాల క్రితమే కాంగ్రెస్ హయాంలోనే అంతరిక్షంలోకి వెళ్లాలనే ఆలోచన చేసిందన్నారు.బీజేపీ ప్రభుత్వం చేసిందని గొప్పలు చెప్పుకోవడం తప్ప వేరేది ఏమిలేదన్నారు.బీజేపీ మ్యానిఫెస్టోలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రటించిందన్నారు.10 సంవత్సరాల కాలంపాటు బీజేపీ అధికారంలో ఉందన్నారు.ఈ పది సంవత్సరాల కాలంలో 20కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్నా.. కేవలం 7 లక్షల ఉద్యోగాలు ఇచ్చారని శ్రీధర్‌బాబు ఆరోపించారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్పగిస్తున్నారని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.అదే విధంగా షార్ప్‌న ర్, పెన్సిల్ తదితర వాటిపై కూడా బీజేపీ జీఎస్‌టీ వేస్తుందన్నారు.ఇది వరకు ఎంతవరకు సమంజసమన్నారు.

మిగతా 2లో..

# అబద్ధపు గ్యారెంటీలపై గెలిచిన కాంగ్రెస్

మీకు వచ్చిన ఓట్లు ...మీ అభ్యర్థికి రావాలే - కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదికి చల్మెడ సవాల్

కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి నిధులు అడగని అసమర్థుడు బండి



**వేములవాడ మే 9 (జనం సాక్షి)** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సాధించిన ఓట్లు ఈ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థికి కూడా రావాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో 72 వేల ఓట్లు సాధించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థికి కూడా ఇదే స్థాయిలో ఓట్లు తీసుకువచ్చి నిజమైన కాంగ్రెస్ పార్టీ సైనికుడని నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్, బిజెపి ఒక టయ్యారు అనేది పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం వచ్చే ఓట్ల ద్వారా తేలిపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద ఏర్పడిందని 6 గ్యారంటీలు అమలు చేయడం వల్ల విఫలం కాగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని చెప్పారు. ఉద్దెర పథకాలు గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేసి చేతులు దులుపు కో గా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలు మరోసారి తప్పు తెలుసుకున్నామని పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు. రైతులకు కరెంటు, నీళ్లు ఇవ్వకపోగా రైతు భరోసా అమలు కావడం లేదని కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు మాత్రమే అమలు అవుతుందని చెప్పారు. ఇంతకాలం ఆపి మళ్లీ ఇప్పుడు రైతుబంధు వేశాడని చెప్పారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వేస్తామన్నప్పుడు అభ్యంతరం

మిగతా 2లో..

# కాశీకి కోట్లు.. రాజన్నకు గుండు సున్నా

**ఇదే నా బిజెపి అభివృద్ధి : జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**



**కరీంనగర్ బ్యూరో, మే 09 (జనం సాక్షి) :** వేములవాడ లో జరిగిన బిజెపి బహిరంగ సభలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీ పట్ల , కాంగ్రెస్ పార్టీ నేతలపట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ తీవ్రంగా ఖండించినారు.

మిగతా 2లో..




# కాంగ్రెస్, బిజెపిలవి ఝుటా మాటలు

**నిజామాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్.**

**ఆర్మూర్(జనంసాక్షి):**రాజకీయంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న కొట్లాడి నిధులు సాధించుకున్నానని, ప్రాంత సమస్యలపై తన పోరాటం చేస్తానని ఎంపీ ఎలక్షన్లో ఆశీర్వదించాలని నిజామాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూరు పట్టణంలోని ఆలూరు రోడ్డు నుండి గోల్ బంగ్లా వరకు పాదయాత్రలో పాల్గొని కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ అరవింద్ మత విద్వేష వ్యాఖ్యలతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప నియోజకవర్గ పరిధిలోని ఏ ఒక్క గ్రామానికి రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. మేంబర్ ఆఫ్ పార్లమెంటుగా పనిచేయవలసిన అరవింద్ కాస్త మెంబర్ ఆఫ్ పంచాయతీగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ రెండు లక్షలు, తులం బంగారం అంటూ 420 హామీలను ఇచ్చి ప్రజలను నిండా ముంచిందని విమర్శించారు. కేంద్రంలో మోడీ పదేళ్ల క్రితం ప్రతి ఖాతాదారుడి ఖాతాలో 15 లక్షలు, రెండు కోట్ల ఉద్యోగాలు, రెండు కోట్ల ఇండ్లు అంటూ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నల వర్షం కురిపించారు. బిజెపి

మిగతా 2లో..

# రాముడి పేరుతో రాజకీయం


రైతు వ్యతిరేక బిజెపి.. కారు గ్యారేజ్‌కే పరిమితం

ప్రభుత్వ విప్ వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ గ్రామీణం (జనంసాక్షి):** రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపి రైతు వ్యతిరేకి పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజునవేములవాడ రూరల్ మండలం తుర్కాసినగర్, ఫాజుల్ నగర్, వట్టెముల, నమిలిగుండు పల్లి, నూకలమర్రి,గ్రామాల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మద్దతుగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలిపించాలనీనాలుగున్నర మాసాల క్రితం బీఆర్ఏస్ పార్టి నీ పక్కన పెట్టినట్లుగా బిజేపి నీ కూడా పక్కన పెట్టాలి అన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో బిసి బంధు బిఆర్ఎస్ బందు అయ్యింది ,దళిత బందు ఇవ్వలె, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదుఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు,రైతులకు ఋణ మాఫీ చేస్తామని మోసం చేశారనీ అన్నారు.కెసిఆర్ తెలంగాణ రాష్ట్రన్ని అప్పుల కుప్పగా మార్చిన మీ ఆశీస్సులతో అధికారంలోకి రాగానే మహిళా తల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంచుకున్నం రైతులకు ఉచిత కరెంటు ఇచ్చాము నేడు గృహాలకు ఉచిత విద్యుత్ ,500 కే సిలిండర్ ఇస్తున్నాం నియోజకవర్గం పరిధిలో 3500 ఇండ్లు మంజూరి అయ్యాయి అని.అన్నారు.ఆగస్ట్ 15 లోపు 2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తాం

మిగతా 2లో..



## బీజేపీకి గంగిపల్లి గ్రామ యాదవ సంఘము మద్దతు

**మనకొండూర్(జనంసాక్షి):**మనకొండూర్ మండలంలోని గంగిపల్లి గ్రామ యాదవ సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరుతూ పార్లమెంటు బిజెపి అభ్యర్థి అయిన బండి సంజయ్‌ని కలిసి శాలువతో సన్మానించి గురువారం యాదవ సంఘం తరపున పూర్తి మద్దతు తెలిపారు. బండి సంజయ్ గెలుపుకోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంఘం అభివృద్ధికి సహకరిస్తానని ఎంపీ బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రంగు భాస్కరాచారి యాదవ సంఘం గ్రామశాఖ అధ్యక్షులు జిల్లెల్ల పరశురాములు, కార్యదర్శి చౌదరి ఐలయ్య, రాదారపు సరోజన, రాదరపు కొమురయ్య, రాధారపు సాగర్ జింక రాజ్ కుమార్, జిల్లెల్ల మనోహర్ జిల్లాల ప్రవీణ్ మరియు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు

### అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

భాజపా నాయకుడు విష్ణు



**బిచ్కుంద మే (జనంసాక్షి)**ఇసుక అక్రమ తవ్వకాలు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని, నియంత్రించడంలో పోలీసులు రేవేన్యు శాఖ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని భాజపా నాయకుడు శెట్టుపల్లి విష్ణు విమర్శించారు. పేదల ఇంటి నిర్మాణ అవసరాలకు రూ.వేలు ఖర్చు పెట్టినా సమయానికి ఇసుక అందడం లేదని తెలిపారు. కొంతమంది నాయకులకు మాత్రం స్టాక్ పాయింట్లు పెట్టుకునేంతగా ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కొంతమంది దళారులకు మాత్రం రీచ్ అడ్డాగా మారిందని తెలిపారు. అధికారులు చొరవ తీసుకుని ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారతీయ జనతా పార్టీ యువ మోర్చ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## బుద్దె రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన జర్నలిస్టులు

బోధన్, మే 9 ( జనంసాక్షి ) : సాలూర మాజీ సర్పంచ్, మాజీ సహకార సంఘం చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దె రాజేశ్వర్ కుటుంబాన్ని గురువారం బోధన్ జర్నలిస్టులు పరామర్శించారు. బుద్దె రాజేశ్వర్ ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. కాగా నేడు గడ్డం గంగులు ( సాక్షి ), కె. వినాయక్ రాజు ( జనంసాక్షి ), లింబూర్ లక్ష్మణ్ (నవతెలంగాణ ), ఉమాకాంత్ ( ఆంధ్రప్రభ ), రమేష్ ( మన తెలంగాణ ), అఫ్రోజ్ లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితోపాటు బంధువులు బొర్ర గంగారం, అల్లె రమేష్, భీమయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## కుల సంఘాల మద్దతు కోరిన కాంగ్రెస్ నాయకులు

**రుద్రంగి మే 9 (జనం సాక్షి):**రుద్రంగి మండల కేంద్రంలో గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కుల సంఘాల వారిగా మద్దతు కోరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుపైన ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రుద్రంగి ముద్దుబిడ్డ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థి రాజేందర్ అన్నను భారీ మెజార్టీతో గెలిపిస్తే రుద్రంగి ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చుని అన్ని కుల సంఘ సభ్యులను కోరినట్లు డిసిసి కార్యదర్శి చేలుకల తిరుపతి తెలిపారు.

# మేధావుల నోరు నొక్కుతున్న బిజెపి

**ఆర్మూర్ (జనంసాక్షి):**40 ఏళ్లుగా రాజకీయంలో ఉండి ప్రజలకు సేవ చేస్తూ, న్యాయవాద వృత్తిలో అనేక అభివృద్ధి, అనుభవం ఉన్న నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపత్రి జీవన్ రెడ్డిని గెలిపించుకోవాలని పార్లమెంటరీ లీగల్ సెల్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కులాలు మతాల పేరిట రాజకీయం చేస్తుందని అన్నారు. మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుందని వ్యాఖ్యానించారు. న్యాయవాదులు, మేధావులు వీటిని గమనించాలని చెప్పారు. మేధావుల నోరు నొక్కుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కనీసం చట్టాలపై అవగాహన లేని వ్యక్తులను




పార్లమెంటులకు తీసుకువస్తుందని అన్నారు. జీవన్ రెడ్డి ఎంపీగా గెలిపించుకోవడం న్యాయవాదుల బాధ్యత అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ న్యాయవాది జగదీష్, నిజామాబాద్ లీగల్ సెల్ నెంబర్ న్యాయవాది ఏలేటి గంగాధర్, ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు న్యాయవాది తెడ్డు నర్సయ్య, సెక్రెటరీ అరుణ్ కుమార్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిల్క కిష్టయ్య, లీగల్ సెల్ కమిటీ మెంబర్స్ బుట్టి మధు, సూర సురేష్, చరణ్ శ్రీనివాస్ పోశయ్య న్యాయవాదులు పాల్గొన్నారు.

## వినోద్ కుమార్‌ని భారీ మెజారిటీతో గెలిపించండి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి**

వీణవంక మే 9 (జనం సాక్షి) వీణవంక సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ఎకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి అన్నారు.వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మద్దతుగా ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు వారికి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.నిరంతరం ప్రజల సేవ కోరే కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేసి చట్టసభల్లో పంపించాలన్నారు.

## గ్రామాలలో ఇంటింటికి ప్రచారం



**ముస్తాబాద్ (జనంసాక్షి):**ముస్తాబాద్ మండలం నామాపూర్ చిప్పలపల్లి గ్రామాలలో మాజీ సర్పంచ్ గాడ్చుర్ల దేవయ్య, ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ మాటలు బూటకం, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు రైతులను ముంచిన రేవంత్ రెడ్డి, అన్నారు ఈ కార్యక్రమంలో కొర్మట రాజమల్లు, కొత్త పెల్లి నారాయణ, ఆకారం బాలచంద్రం, ఎండి వకీల్ దేవేందర్ రామస్వామి, రాజు నవీన్ ఎల్లం సంజీవ్ కుమార్, రాజు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లో చేరిన వీణవంక మాజీ సర్పంచ్

వీణవంక మే 9 (జనం సాక్షి) వీణవంక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది.వీణవంక మండలంలో ఆయా పార్టీలు క్లీన్ స్విఫ్ అయ్యే పరిస్థితి ఉంది గురువారం హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సమక్షంలో సింగపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వీణవంక మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్ అనుచరులు సుమారు100 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ప్రణవ్ బాబు కండువా కప్పి పార్టీలోకి వారికి ఆహ్వానించారు.వీణవంక మండల కేంద్రంలో10 సంవత్సరాలు వీణవంక సర్పంచ్ గా విధులు నిర్వహించారు. సుమారు 30 ఏళ్ల రాజకీయ చరిత్ర గలవాడు.రాజకీయంగా పదవి ఉన్నా లేకున్నా అన్ని పార్టీలకు అతీతంగా స్నేహభావంతో ప్రజాసేవలో ఉన్నటువంటి మంచి గుర్తింపు ఉన్న మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్.వారు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపు కోసం ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తానని అని తన వంతు గెలుపు కొరకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్ర భగవాన్ రెడ్డి.ఎండి సాహెబ్ హుస్సేన్.కోమిడి రాకేష్ రెడ్డి. రఘుపాల్ రెడ్డి.గంగాడి రాజిరెడ్డి.పంజాల సతీష్.గంగాడి తిరుపతి రెడ్డి.ఎండి రజాక్. మాదాసి సునీల్.మేక వీరయ్య.చదువు జైపాల్ రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రాణం ఉన్నంతవరకు బిజెపిలోనే...

మాడ వెంకట్ రెడ్డి

శంకరపట్నం,మే09(జనంసాక్షి):మోడీ ని కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన మాడ వెంకట్ రెడ్డి రెండుసార్లు దగ్గర నుండి కలిసిన సందర్భాలు ఉన్నాయి. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాకు ఇచ్చిన గుర్తింపు మరువలేనిదని, భారత ప్రధాని బిజెపి అగ్ర నేత నరేంద్ర మోడీ ని రెండుసార్లు కలిసి వందనం తెలిపే భాగ్యాన్ని కల్పించిందని, పార్టీ నాయకత్వానికి రుణపడి ఉంటానని, 23 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీకి,నిస్వార్థంగా పార్టీ కార్యకర్తగా సేవలందిస్తున్నానని, పార్టీ నాయకులు తనకు పార్టీ పదవులు ఎన్నో ఇచ్చారని,మూడు పర్యాయాలు శంకరపట్నం బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా, జిల్లా అధికార



ప్రతినిధి, జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవులు నిర్వహించినానని అన్నారు. వేములవాడలో ప్రధానమంత్రిని నేరుగా రెండవ సారి కలుసుకుని, స్వాగత వందనం, కృతజ్ఞతలు తెలిపే అరుదైన అవకాశం బిజెపి పార్టీ నాయకత్వం కల్పించిందని, ఈ అవకాశం కల్పించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఒక నిరుపేద రైతు కుటుంబం నుండి సాధారణ కార్యకర్తలకు లభించే అరుదైన గౌరవం బిజెపి పార్టీలోనే సాధ్యమన్నారు. ప్రతి కార్యకర్త బిజెపిలో నిస్వార్థంగా ఆత్మవిశ్వాసంతో పార్టీకి సేవలందిస్తే పార్టీ గుర్తిస్తుందని తనకు ప్రధాని కలిసే అవకాశం కల్పించిన పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు.

## రాముడు పేరుతో రాజకీయం

రైతులకు చెప్పినట్లు గానే రైతు భరోసా ఇస్తున్నాం.రైతులకు రైతు భరోసా ఇస్తుంటే బిజేపీ,బీఆర్ఎస్ రెండు కలసి ఎలక్షన్ కమిషన్ కు పిర్యాదు చేసి రైతు భరోసా అపి రైతుల నోటికాడి బుక్కను లాక్కుంది బిజేపీ అని మండపడ్డారు.బిజేపీ,బీఆర్ఎస్ రెండు ఒకే గూటి పక్షులుప్రజలారా ఆలోచించండి బిజేపీ,బీఆర్ఎస్ కు రైతులపై చిత్త శుద్ధి లేదు. బిజేపీ వారు రైతులకు రుణమాఫీ చెయ్యలేదు కని కార్పొరేట్ వారికీ మాఫీ ఎద్దేవా చేశారు.కెసిఆర్ వేములవాడ రాజన్న కు ఏటా 100 కోట్లు ఇస్తానని మోసం చేశాడు.మొన్న మోడి వస్తె మా రాజన్న కు ఏం అన్నా ఇస్తాడు అనుకున్న ఉత్తర కాశీ లో పోటీ చేసి గెలిచిన మోడి దక్షణ కాశీ వేములవాడ రాజన్న సన్నిధికి వస్తె గుడి అభివృద్ధి కోసం నిధులు ఇస్తాడు అనుకుంటే .ఉసూరుమనిపించిఉట్టి చేతులతో వెళ్ళాడు.మన రాజన్న కీ ఎం ఎవ్వని మోడి మన ప్రజలకు ఏం ఇస్తాడు ఆలోచించాలన్నారు.రిజర్వేషన్లు, రాజ్యాంగం ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలిమాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### అబద్ధపు ఆరు గ్యారెంటీలపై గెలిచిన కాంగ్రెస్

తెలిపిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎన్నికల సమయంలో ఇచ్చి వాళ్ళ దాంట్లో నుంచే ఒకరి ద్వారా ఫిర్యాదు చేయించి మళ్లీ ఆపించాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలతో పాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అభివృద్ధి పరిధిలోని సమస్యల గళం విప్పే నాయకుడు వినోద్ కుమార్ అని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈనెల 10వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ఉన్నందున పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేశ్, నాయకులు ఏశ తిరుపతి, గడ్డం హనుమాన్లు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రామతీర్థపు రాజు, పైడి శ్రీనివాస్, కొండ కనుకయ్య, కమలాకర్ రెడ్డి, ప్రేమ్ చారి, అఫ్రోజ్, భాస్కర్, సందీప్ ఉన్నారు.

### కాశీకి కోట్లు ... రాజన్నకు గుండు సున్నా..

నగరంలోని పద్మనాయక మినీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పులి ఆంజనేయులు గౌడ్ , జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ ... బండి సంజయ్ నిర్వహించే ఏ సభల్లో కూడా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని చెప్పలేదు ఎంతసేపు రాముని పేరు మోడీ పేరు జపం చేస్తున్నారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు సీటు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకో పోతోందని మాకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ పౌరులకు ఏమి మేలు చేశారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, మల్యాల సుజిత్ కుమార్, పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిరి దేవన్న, వంగల విద్యాసాగర్, వరహాల చారి, రామిడి రాజిరెడ్డి, ఎల్లమ్మల కృష్ణ, పోతుగంటి శ్రీను, గంగుల దిలీప్ గోపాల్ రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, నేరెళ్ల వెంకన్న గౌడ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బిజెపిలవి ఝుటా మాటలు

కాంగ్రెస్ పార్టీలు జూటకోరు మాటలతో ప్రజలకు దొంగ మాటలు చెప్పడం తప్ప, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో శూన్యమని చెప్పారు. జడ్పిటిసిలు మెట్టు సంతోష్, యమునా ముత్యం, కౌన్సిలర్లు అల్లాపూర్ మహేందర్, గంగ మోహన్ చక్రు, లింబాద్రిగౌడ్, అధ్యక్షులు పూజ నరేందర్, మాచర్ల సాగర్, సీనియర్ నాయకులు పొల సుధాకర్, సుంకరి రవి, దొండి శ్యామ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెలిచాలను భారీ మెజారిటీతో గెలిపించాలి

**– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి**

**వేములవాడ మే 9 (జనంసాక్షి):** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును మెజారిటీతో గెలిపించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి పిలుపునిచ్చారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ ఓట్ల కోసమే వచ్చాడు.. రాజన్న ఆలయ అభివృద్ధికి రూపాయి పైసా ఇవ్వకుండా పోయాడు అని విమర్శించారు. పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో గల కూరగాయల మార్కెట్లో స్థానిక నాయకులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, స్థానిక కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, కాంగ్రెస్ నేతలు పులి రాంబాబు గౌడ్, చిలుక రమేష్, వస్తద్ కృష్ణ, రాజు, ఫిరోజు, ముంజ ఉమేందర్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో శంకర జయంతి ఉత్సవాలు



**వేములవాడ (జనంసాక్షి):**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రారంభమైన శంకర జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం నుండి ఐదు రోజులపాటు జరగనున్న ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు అర్చకులు వేద మంత్రాలతో నిర్వహిస్తారు. శ్రీ స్వామివారి అద్దాల మండపంలో భగవత్ శంకరాచార్యుల చిత్రపటానికి ఉపనిషత్ ద్వారాభిషేకం, పూజలు చేస్తారు. అలాగే సాయంత్రం కళ్యాణ మండపంలో భగవత్ శంకరాచార్యుల పారాయణాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం వైశాఖమాసంలో ఐదు రోజులపాటు శంకర జయంతి ఉత్సవాలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

## ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్. బీజెపి కూటములను ఓడించాలి..

**రామగుండం, మే 9, (జనంసాక్షి) :**

ఎన్నికలలో ఆర్ ఎస్ ఎస్. బీజెపి కూటములను ఓడించాలని. సిపిఐ (ఎం ఎల్ )న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు ఈ నరేష్ ఓటర్లను కోరారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాద ఆర్ఎస్ఎస్. బీజెపి కూటమిని తిరస్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం. అంతర్గం మండలంలోని పెద్దంపేట గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. కేంద్రంలో బీజెపి అవ్వాంబిస్తున్న విధానంపై ఓటర్లకు వివరించి విమార్శించారు. జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన జరిగిన నాయకులు ఐ కృష్ణ. కే మల్లేష్. సి హెచ్ అబిద్ నిగో. రవికుమార్. రాజ కొమురయ్య.కె సతక్క. తదితరులు పాల్గొన్నారు



## సరైన ఆధారాలు లేని నగదు స్వాధీనం

**– కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి.**

**కరీంనగర్‌బ్యూరో(జనంసాక్షి):**పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని రూ.8,56,300 /- నగదు రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో, వేరు వేరు ఘటనల్లో సరైన ఆధారాలు లేని రూ. 4,00,000 నగదు స్వాధీనంపార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన



ఆధారాలులేని రూ.4 లక్షలను కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలు లేని రూ. 4,36,300 లతో పాటు 3,00,000 విలువ చేసే వెండి బహుమతులు, నగదు స్వాధీనంపట్టుబడిన డబ్బును తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సింగరేణి సంస్థను అమ్మడానికి కాంగ్రెస్ కుట్ర..

**– టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి..**

గోదావరిఖని, మే 9, (జనంసాక్షి) :

సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతున్నదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు బ్లాకులను వేలం ప్రక్రియలోనే దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ, గుర్తింపు యూనియన్ ఏఐటియుసి మాట్లాడటం దుర్మార్గమని ఆయన అన్నారు. వేలంపాటలో బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కకుండా ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు దక్కితే జరగబోయేది సింగరేణి విధ్వంసమేనని వివరించారు. సింగరేణి సంస్థకు అవసరంలేని విదేశీ యంత్రాలను కొనిపించిన ఆనాటి కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అవినీతి వలన సింగరేణి సంస్థ నష్టాల పాలయ్యిందని విమర్శించారు. కార్మికులు, సూపర్వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాల కృషి, పట్టుదల, శ్రమ వలన సింగరేణి సంస్థ నష్టాల నుండి గట్టెక్కిందని స్పష్టం చేశారు. అదానికి చెందిన విదేశీ బొగ్గు సంస్థల నుండి అత్యధిక ధరకు బొగ్గు దిగుమతి చేసుకోవడానికి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ నేత అవగాహన కుదుర్చుకోబోతున్నారని విమర్శించారు. విదేశీ బొగ్గు దిగుమతి వలన సింగరేణి సంస్థ పైన,బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల పైన పెను భారం పడుతుందని అన్నారు. వినియోగదారులు కూడా అధిక ధరకు కరెంటు కొనుగోలు చేయవలసి వస్తుందని పేర్కొన్నారు. దేశంలో ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీని అని ఆయన గుర్తు చేశారు.



కాంగ్రెస్ పార్టీ అవలంబించిన నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల వలన వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను చవకగా అమ్మివేస్తున్నదని, కార్మికులకు ఏలాంటి హక్కులు లేకుండా చట్టాలను మార్చి వేస్తున్నదని పేర్కొన్నారు. అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రజలను ఎంతో కాలం మోసం చేయలేరని అన్నారు

**బిఆర్ఎస్ పార్టీకే మా మద్దతు**

పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులు కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సుధీర్ కుమార్, మాలోతు కవిత, నామా నాగేశ్వరరావు, ఆత్రం సక్కులకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే టీబీజీకేఎస్ కార్యకర్తలు, నాయకులు అహర్నిశలు బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కోల్ బెల్ట్ ఏరియాలో కొప్పుల ఈశ్వర్‌తో పాటు మిగతా నాలుగు స్థానాలలో కూడా టిఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కార్మిక నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, పర్లపల్లి రవి, పల్లె సురేందర్, బొగ్గుల సాయి, పులిపాక శంకర్, మూతి రాజ్ కుమార్, పాశం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి కాంగ్రెస్‌లో చేరిక..

**గోదావరిఖని, మే 9, (జనంసాక్షి) :**

ఓల్డ్ అశోక్ అడ్డా (లేబర్ అడ్డా)లో భవన నిర్మాణ కార్మికుల దిగో యాదగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి రామగుండం యం.ఎల్.ఏ.మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో మాజీ టి.ఆర్.ఎస్. నాయకుడు 2001 నుండి పార్టీలో పని చేసిన భవన నిర్మాణం కార్మిక సంఘాల ఉమ్మడి (కరీంనగర్, పెద్దపల్లి) జిల్లాల అధ్యక్షులు దిగో యాదగిరిని ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ మక్కాన్ సింగ్ వారి చేతుల మీదుగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మరియు పెద్దపల్లి జిల్లా ప్రస్తుత అధ్యక్షులు మరియు గోదావరిఖని ఓల్డ్ అశోక్ లేబర్ అడ్డా శాశ్వత అధ్యక్షులుగా దిగో యాదగిరి తన సేవలు కార్మికులకు అందిస్తున్నారు. పెద్దపల్లి, కరీంనగర్ జిల్లా (జిల్లాల) ప్రస్తుత భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ దిగో యాదగిరి ఈ సందర్భంగా యం.పి.గా. పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణకు తన మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పాతిపెల్లి ఎల్లయ్య, గట్టెపల్లి రమేష్, కత్తెరమల్ల రమేష్ , భవన నిర్మాణ కార్మికులు

పాల్గొన్నారు.స్థానిక శారదనగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్ చేతుల మీదుగా రెడ్డి నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ముకుందరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదేవిరెడ్డి, సంతోష్‌రెడ్డి, నిర్మలారెడ్డి, రామారెడ్డి, జానకిరెడ్డి, సుజాతరెడ్డి, దీనికి ముఖ్య అతిథులుగా మంథని మున్సిపల్ చైర్మన్ పెళ్లి రమారెడ్డి, అధిక సంఖ్యలో రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.





## జడ్పీటీసీ పుట్ట మధు చేసిన చిల్లర ఆరోపణలు..

**రామగిరి, మే 9, (జనంసాక్షి) :**

సెంటినరీకాలనీలో జరిగిన టిఆర్ఎస్ కార్నర్ మీటింగ్‌లో కమాన్పూర్ జడ్పిటిసి పుట్ట మధు నా మీద చేసిన చిల్లర ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాను.గతంలోనే ఇలాంటి చిల్లర ఆరోపణలు చేస్తే ఎమ్మెల్యే ఎలక్షన్‌లో ప్రజలు బుద్ధి చెప్పిన విషయం మరచిపోకూడదు.నా మీద కోపంతో కల్వచర్ల గ్రామ ప్రజల మీద పగబట్టి గ్రామానికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన విషయం నిజం కాదా . ఇదే రోడ్ విషయంలో నీ పక్కన ఉన్న మాజీ మంత్రి, ప్రస్తుత బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నిధులు మంజూరు చేయమని చెప్పినా కూడా కొప్పుల ఈశ్వర్ మాటలను నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం కాదా ఒకసారి పార్టీ మారిన నేను డబ్బులకు అమ్ముడు పోయానని చెప్పిన నువ్వు నాలుగు పార్టీలు మారితే నువ్వెంతకు అమ్ముడు పోయావో కూడా ప్రజలు చెప్పాలి.జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య, మాజీ సర్పంచ్ దేవ రామస్వామి బీసి సెల్ గ్రామశాఖ అధ్యక్షులు వీరవేని రాజమౌళిగౌడ్ కన్నూరి సంపత్,జంగిలి తిరుపతి యస్సీసెల్ అధ్యక్షులు ఆసం రాజు, వీర రాజు, మామిడి హరీష్ మేకల మారుతీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, ప్రచార కమిటీ తోట చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ ప్రచార కమిటీ కమిటీ చైర్మన్,ముస్త్యాల శ్రీనివాస్ మంథని అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్ టౌన్ అధ్యక్షుడు టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య,మారుకొండ సంతోష్, సిద్ధం రామ్ నారాయణ,నాయకులు మడ్డి రాజు కుమార్,అరెల్లి మహేందర్,తదితరులు పాల్గొన్నారు

## వేరేచోట షాప్‌లు కేటాయించి..తొలగించాలి..



గోదావరిఖని, మే 9, (జనంసాక్షి) :వేరేచోట షాప్‌లు కేటాయించిన తర్వాత తొలగించాలని చిరు వ్యాపార దుకాణదారులు కోరారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరిఖని గర్ల్స్ హైస్కూల్ రోడ్డు ప్రక్కన ఓల్డ్ అశోక థియేటర్ ప్రహరీ గోడ ఆనుకొని 20 మంది చిరు వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.గత 40-50 సంవత్సరాలుగా దుకాణాలను ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ క్రమంగా ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం అప్పటి మున్సిపల్ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు వెడల్పులో భాగంగా దుకాణాలకు సంబంధించిన రూములు సుమారు 75 శాతం మేర కోల్పోవడం జరిగిందన్నారు.మిగిలిన 25శాతం స్థలంలో చిన్న రూములు నిర్మించి దుకాణాలు నిర్వహించుకున్నామని, దుకాణాలకు 2009లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ద్వారా మాకు పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి మేము, మా కుటుంబ సభ్యులము సాఫీగా దుకాణాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామన్నారు. గాదె రాందాస్, రాజ్ కుమార్, కొండపాక సత్యనారాయణ, షేక్ అయూబ్, ఉపేందర్, కోటేశ్వర చారి, సురేష్, ప్రభాకర్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా లే అవుట్లు చేస్తే తొలగిస్తాం

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్



**జమ్మికుంట, మే 9 (జనం సాక్షి)** :జమ్మికుంట ము న్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లను జమ్మికుంట మునిపల్ కమిషనర్ మ హమ్మద్ ఆయాజ్ ఆధ్వర్యంలో తొల గిం చారు. గురువారం రామ న్నపల్లి పరిధిలోని సర్వే నెంబర్ 405/లో లేఅవుట్ అనుమతులు లేకుండా భూమిని చదును చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని సమా చా రం అందడంతో మున్సిపల్ అధికా రులు వాటిని తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయా జ్ మాట్లాడుతూ ప్లాట్లు విక్రయించేవారు మున్సి పల్ అధికారుల నుండి లే అవుట్ అనుమతులు తీసుకున్న తదుపరి మాత్రమే వాటిని విక్రయిం చాలని, లేనిచో వారికి భవిష్యత్తులో త్రాగునీటి విషయంలో, ఇంటి అనుమతుల విషయంలో, బ్యాంకు లోన్ ల విషయంలో, రోడ్ల విషయంలో, డ్రైనేజీ కాలువల విషయంలో సమస్యలు తలెత్తుతాయన్నారు. మున్సిపల్ పరిది,లో ఎక్కడ కూడా లేఅవుట్లు లేకుండా వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయిం చినట్టయితే చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఈ సందర్భంగా హెచ్చరి ంచారు. లేఅవుట్ లేని ప్లాట్లను కొన్నచో, వాటికీ మున్సిపల్ అనుమతి రాదని, బ్యాంకు లోన్ ఇవ్వరని ఆయన అన్నారు. పట్టణంలో లే అవుట్ లేని ప్లాట్లు గాని, వెంచర్లు కానీ ఉన్నట్లయితే వాటిని మున్సి పల్ ఆధ్వర్యంలో కూల్చి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర్ మంలో టీపీఓ శ్రీధ ర్, టీపీస్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం అభ్యున్నతికి పాటుపడే పార్టీ బీజేపీ మాత్రమే

### కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు మైనారిటీలు ఓటు బ్యాంకు మాత్రమే

### బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా వెల్లడి





**కరీంనగర్ బ్యూరో, మే 09 (జనం సాక్షి) :** ఈ దేశంలో ఓటు బ్యాంకుతో సంబంధం లేకుండా ముస్లింల అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా అన్నారు. గురువారం రోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, రాష్ట్ర , జిల్లా మైనార్టీ మోర్చా నాయకులతో కలిసి అఫ్సర్ పాషా మాట్లాడుతూ.. ఎలక్షన్ వచ్చినప్పుడే కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలకు మైనార్టీలు గుర్తొస్తారు. కొందరు మైనారిటీ నాయకులు, అమ్ముడు పోయే సంఘాల నేతలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటేయాలని చెబుతున్నారు. ప్రజాస్వామ్యం హరించే హక్కు ఎవరికీ లేదు. ఎస్సీ ల కంటే మైనార్టీలు చాలా వెనకబడి ఉన్నారు. నయా రోషిణి, నయి మంజీల్, ఉస్తాద్, హున్నార్ హాట్ కి చెందిన చేతివృత్తుల కోసం ఎగ్జిబిషన్ స్టాల్స్ కేంద్రం అనేక చోట్ల ఏర్పాటు చేస్తోంది. ఓటు బ్యాంకుతో సంబంధం లేకుండా బీజేపీ మాత్రమే ముస్లింల అభ్యున్నతి కోసం కృషి చేసే పార్టీ అని తెలిపారు. ముస్లింల నైపుణ్యం కోసం స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ తో ఉపాధి కల్పించే విధంగా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేంద్రం నుంచి వచ్చే 82 స్కీమ్ లను ముస్లింలకు అందకుండా ఇక్కడి కొన్ని ముస్లిం సంఘాల నేతలు అడ్డుపడుతున్నారన్నారు. యూపీ లో గుండా రాజ్యం పోయి యోగి రాజ్యం వచ్చిందన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ ను రాజకీయ స్వార్థం కోసం ఇతర పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ముస్లిం మహిళల శ్రేయస్సు కోసం త్రిపుల్ తలాఖ్ తీసుకొచ్చిన మహనీయుడు ప్రధాని మోదీ అని, ప్రపంచ వ్యాప్తంగా భారత్ లో మాత్రమే త్రిపుల్ తలాఖ్ చట్టం ఉందని అన్నారు. కాశ్మీర్ ఈరోజు ప్రశాంతంగా ఉండటానికి కారణం మోదీయేనన్నారు. కాశ్మీర్ స్వయం సమృద్ధిగా ఉండటానికి ఆర్టికల్ 370 ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కేంద్రం నిధులతోనే కరీంనగర్ పట్టణంలోని ముస్లిం బస్తీలు అభివృద్ధి చెందాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముస్లిం భూమిని కబ్జా చేయడంతోపాటు రేకుర్తి లో ఇళ్లను పడగొట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్, కమ్యూనల్. సామాజికంగా వెనుకబడిన ముస్లిం ల కోసం పస్మంద స్కీమ్ ను మోదీ తీసుకొచ్చారని, యూపీలో అత్యధికాం మైనారిటీలున్న రాంపూర్ లో బీజేపీ గెలవడానికి కారణం ఈ స్కీమ్ మాత్రమేనన్నారు. మత చాందస వాదుల ట్రాప్ లో పడి ముస్లింలు మోసపోవద్దని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతున్న ప్రచారం

### కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ గా సేవ చేసే ఒక అవకాశం ఇవ్వండి

### అభివృద్ధి అనేది చేసి చూపిస్తాం

### కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావు కుటుంబ సభ్యులు



**వీణవంక మే 9 (జనం సాక్షి)** వీణ వ ంక మండలంలోని ఎలబాక.బొం తు పల్లి. ఘన్ముకుల గ్రామలో కరీంన గర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచల రా జేందర్ రావు కుటుంబ సభ్యుల గురు వారం ప్రచారం నిర్వహించారు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వీణవంక మండల ఎలుబాక. బొంతుపల్లి. ఘన్ముకుల గ్రామ ల చెరువు వద్ద ఉపాధి హామీకూలి పనులు చేస్తున్న ప్రజల వద్దకు వెలిచాలా రాజేందర్ రావు కుటుంబ సభ్యులు వెలిచల రుక్మిణి.అన్నపూర్ణ లు వెళ్లి కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు కరీంనగర్ పార్ల మెంట్ ఎంపీ గా సేవ చేయడానికి ఒకసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అనేది చేసి చూపిస్తాం అన్నారు. ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేస్తున్నారని కేంద్రంలో గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఉపాధి హామీ లాంటి పథకాలను అమల్లోకి తెచ్చామని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని నాడు ఇందిరమ్మ రాజ్యం నేడు రేవంత్ రెడ్డి ప్రజా పాలన వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందుకు దూసుకుపోతున్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఉపాధి హామీ కూలీ లు రేట్లు పెంచుతామన్నారు ఉపాధి హామీ పథకం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. అనంతరం గ్రామాలలో అక్కడ పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్. కొమ్మిడి రాకేష్ రెడ్డి.చదువు జైపాల్ రెడ్డి.నల్లగొని వీరయ్య గౌడ్.తోకల సంపత్ రెడ్డి.సతీష్.రత్నాకర్ రెడ్డి.ఉపేందర్ రెడ్డి.ఎండి సలీం.తిప్పిరెడ్డి మల్లారెడ్డి.ఎండి రషీద్.రమాదేవి.కోమల్ రెడ్డి.మాదాసి సునీల్.ఒరం శ్రీనివాస్.మాడ కొండల్ రెడ్డి.మాడ రాజి రెడ్డి .తిరుపతిరెడ్డి.వేల్పుల ధాన్యాలు.నల్లగోని సతీష్.చింతల తిరుప్ తిరెడ్డి.ల తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం ఉన్న ఏ మాదిగ బిడ్డ కాంగ్రెస్ కు ఓటు వేయొద్దు




### ఎస్సీ వర్గీకరణ నరేంద్ర మోడీ గారితోనే సాధ్యం

### దుమాల గంగారాం మాదిగ

### జగిత్యాల జిల్లా అధ్యక్షులు

**మల్లాపూర్ మే09 (జనం సాక్షి)** :జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మరియు బిజెపి నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి.ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ. సురుగు శ్రీను (జగన్ )మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క స్థానం కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఆత్మగౌరవం ఉన్న ఏ మాదిగ బిడ్డ కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని అన్నారు. అలాగే రాపది ఏళ్లు ష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అన్ని రంగాల్లో మాదిగలను ఘోరంగా అణచివేసే ప్రయత్నం చేశాడని అన్నారు. పదేళ్ల మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం ఇవ్వని కేసీఆర్ ను నమ్మి మాదిగలు ఎవరు బిఆర్ఎస్ కు ఓటు వేయొద్దని అన్నారు.మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే బాధ్యతను తీసుకున్న నరేంద్ర మోడీకి అండగా నిలబడాల్సిన బాధ్యత మాదిగ ప్రజల మీద ఉన్నదని అన్నారు. బిజెపి ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో మాదిగలకు రెండు స్థానాలు కేటాయించి అలాగే ఉప ఎన్నిక జరుగుతున్న కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ కూడా మాదిగల కేటాయించి వంద శాతం ప్రాతినిధ్యం కల్పించిందన్నారు. ఎస్సీ వర్గకరణతోపాటు జనాభాకు తగినట్టుగా సీట్లు ఇచ్చి మాదిగలను గౌరవించిన బిజెపికే ఓటు వేయాలని పిలిపించారు. మాన్య శ్రీ మంద కృష్ణమాదిగ గారి ఆదేశాల మేరకు నిజామాబాద్ లోక్ సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మపురి అరవింద్ గారిని కులమతాలకురాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంయస్పి,జగిత్యాల జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీను(జగన్) సీనియర్ నాయకులు మాట్లా భూచాన్న పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ గోపిడి శ్రీను ఎర్ర లక్ష్మి , రాజు, మహేష్, శంకర్, రాజు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్

### సురేష్ షెట్కార్ గెలుపే లక్ష్యం




**బిచ్కుంద మే (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండ లకేం ద్రంలో సీనియర్ నాయకుడు పాషా సేట్ అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గ్రామ యూత్ విబాగంతో కలిసి గురువారం నాడు గడప గడపకు తిరిగుతు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని, సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న సర్కారు రాబోయే రోజులలో పార్టీ బలోపేతంతో పాటు, ప్రజల బలం పెరిగి జహిరాబాద్ పార్లమెంట్ అబ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీగా మెజార్టీ ఇవ్వలనే ఉద్దే శంతో గ్రామములో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అబ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరడం జర్గింది. ఈ కార్యక్రమంలో పాషా సేట్, సాహిల్ షెట్కార్, నౌషా నాయక్, ముఖ్తార్, బణోత్ రాజు, దర్పల్ గంగాధర్, నిహాల్, సాయిని బస్వరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించండి

## సిపిఎం పార్టీ బలపరిచిన ఇండియా కూటిమి పార్లమెంట్ అభ్యర్థి రాజేంద్ర రావును గెలిపించండి



**వీణవంక మే 9 (జనం సాక్షి)** వీణవంక గత పది సంవత్సరాలుగా అర చేతిలో వైకుంఠం చూపిస్తూ పేద ప్రజల జీవితాన్ని భారం చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ ని గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి. పిలుపునిచ్చారు గ్రామస్థాయి ప్రచారంలో భాగంగా వీణవంక మండలంలోని గంగారం. ఎలుబాక.వీణవంక గ్రామాలలో సిపిఎం పార్టీ బలపరిచిన ఇండియా కుటమి అభ్యర్థి వెలిచల రాజేంద్ర రావు ని గెలిపించాలని ప్రచార క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన వెంటనే జందన్ ఖాతాల ద్వారా ధనాధన్ ప్రతి ఒక్కరికి 15లక్షల రూపాయలు ఇస్తానని ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.అదేవిధంగా.70 రూపాయలు ఉన్న పెట్రోల్ 110 రూపాయలకు పెంచిందన్నారు.450 గ్యాస్ 1000 పెంచారు అన్నారు.మహిళలకు దేశంలో రక్షణ లేకుండా పోయిం దనదానికి. ఈ కాలంలో లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ల కు దోచి పెట్టారన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేట్ భాగస్వామ్యం పెంచిందన్నారు .అందుకే ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపుని చ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం చేయడం హర్షినీయమన్నారు. నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ముకుంద రెడ్డి.వర్ణ వెంకట్ రెడ్డి.కాంగ్రెస్ నాయకులు మేక వీరయ్య.జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్.వీణవంక మండల నాయకులు పిల్లి రవియాదవ్. తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు బండి సంజయ్ కే మా మద్దతు

### పిలిస్తే పలికే నాయకుడు బండి సంజయ్

### బండి సంజయ్ కు మద్దతు ప్రకటించిన మున్నూరు కాపు రాష్ట్ర సంఘం



**కరీంనగర్ బ్యూరో, మే 09 (జనం సాక్షి)** : పోరాట యోధుడు బీజేపీ కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పొన్నూరు వినోద్ కుమార్, మనికొండ రమేశ్ ప్రకటించారు. కష్టాల్లో ఉన్నవాళ్లకు నిరంతరం అండగా ఉంటూ పిలిస్తే నాయకుడు బండి సంజయ్ అని పేర్కొన్నరు. గురువారం రోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మీడియాతో మాట్లాడారు. తొలుత వెంకటేశ్వర్లు స్పందిస్తూ .రాష్ట్రంలో 23 శాతం జనాభా మున్నూరు కాపులు అన్ని రంగాల్లో వెనకబడిన ఉన్నారని, రాజకీయంగా కాపులకు ఎప్పుడు అన్యాయమే జరుగుతుందన్నారు. మున్నూరు కాపులు సహా అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నేత సంజయ్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ కి పూర్వ వైభవం రావాలంటే సంజయ్ కి పార్టీ అధిష్టానం తగిన పదవి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పొన్నూరు వినోద్ కుమార్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ....బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బండి సంజయ్ కి తమ సంఘం తరఫున పూర్తి మద్దతూ ప్రకటిస్తున్నామన్నారు. బీజేపీ పార్టీని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లిన వ్యక్తి బండి సంజయ్ అని రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పాత బస్తీ చార్మినార్ భాగ్య లక్ష్మి నుంచి శంఖం పూరించిన అభినవ శివాజీ బండి సంజయ్ ని, జీహెచ్ఎంసీ లో 48 మంది బీజేపీ కార్పొరేటర్లు గెలవడంలో బండి సంజయ్ చేసిన కృషి అనన్య సామాన్యమన్నారు. ప్రజల కోసం నిత్యం తపించే బండి సంజయ్ ని ఎంపిగా గెలిపించాలని మున్నూరు కాపు సభ్యులతో పాటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరారు. బండి సంజయ్ ను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# వినోద్ అన్న గెలుపునకు కార్యకర్తల విస్తృత ప్రచారం



**రుద్రంగి మే 09 ( జనం సాక్షి )**రుద్రంగి మండల కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండలానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా గొంతుక పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుక కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయినపల్లి వినోద్ అన్నను ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి వినోదన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం సరూప రాణి మహేష్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగ మహేష్, కంటే రెడ్డి, మాడిశెట్టి ఆనందం, మంచే రాజేశం, చెప్పాల గణేష్,పుదరీ శ్రీనివాస్, దెయ్యాల నారాయణ, దయ్యాల పెద్దలు, ఉప్పులూటి గణేష్, గెస్ కంటి కొండయ్య, ఈర్ణం రాజేశం, సింగారపు రెడ్డి, కాదాస్ లక్ష్మణ్, ఎండి బాబా, బందెల ప్రదీప్, మేదరి గంగాధర్ బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ బీఎస్పీ తోనే సాధ్యం

## నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్



**రుద్రంగి మే 9 (జనం సాక్షి)**భారత రాజ్యాంగం రక్షణ బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమౌతుందని వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు గసికంటి అరుణ్ అన్నారు.రుద్రంగి మండల కేంద్రంలో బీఎస్పీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి మొగిలయ్య కు మద్దతుగా అన్ని కుల సంఘాల కు తిరుగుతూ. ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ...గత పది సంవత్సరాలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అభివృద్ధిని మరిచిపోయి మతం దేవుళ్ళు అంటూ కాలయాపన చేసిందని విమర్శించారు.బండి సంజయ్ ఎంపీ గా గెలిచి కరీంనగర్ లోని ఏ ఒక్క గ్రామానికి ఇప్పటి వరకు రాలేదని మళ్ళీ ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వచ్చారని అన్నారు.అభివృద్ధి పనులు చేసుంటే బుధవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీని వేములవాడకు ప్రచారానికి రప్పించడం ఎందుకని అభివృద్ధి చేస్తే ప్రచారం లేకున్నా ప్రజలే ఓట్లు వేసి గెలిపిస్తారు కదా అని ప్రశ్నించారు.అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు దూరం పెట్టారని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని,అన్నారు.ప్రజలు ఇప్పటి వరకు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని వారు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రస్తుతం ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ వైపు ఆలోచిస్తున్నారని భారత రాజ్యాంగమే మేనిఫెస్టోగా బీఎస్పీని గెలిపిస్తే కావున సకల జనుల న్యాయం జరుగుతుందని అన్నారు మాయావతి ప్రధాన మంత్రి కావాలంటే కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి విద్యావంతుడు మరేపల్లి మొగిలయ్య ను ఎంపీ గా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు దర్శనం గంగాధర్,దయ్యాల ఉదయ్, ఎనగందుల సతీష్, కాదాసు అనిల్,లింగాల రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వసూలు చేయాలి

## బిడి ఎల్ పి ఓ శ్రీనివాస్




**శంకరపట్నం,మే09(జనం సాక్షి)** :గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామపం చాయతీ ఆస్తి పన్ను వసూలు చేసి గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని డివిఎల్పిఓ పాత శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజక వర్గం శంకరపట్నం మండలం కొత్త గట్టు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. ప్రజల అవసరాల కోసం ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. పంచాయతీ ఉద్యోగులు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామాల్లో వసూలు కార్యక్రమాన్ని చేపట్టి తమ వంతు పాలుపం చుకోవాలని ఆదేశించారు నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేలను కలిసిన కాంగ్రెస్ పార్టీ నేత



**బోధన్, మే 9 ( జనంసాక్షి ) :** బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలం గాణ రాష్ట్ర చిట్టెపు కులసంఘం అధ్యక్షులు సాయిపటేల్ గురువారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షులు అశోక్ రెడ్డి, నల్గొండ జిల్లా పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని పలు మండలాలకు చెందిన చిట్టెపు కుల సంఘం నాయకులు, కులస్తులు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పలు మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం సాయి పటేల్ ను ఎమ్మెల్యేలు జిల్లా అధ్య క్షులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వేసవి క్రీడా శిక్షణా శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డి.వై.ఎస్.ఓ. సురేష్



సుల్తానాబాద్,మే 09(జనంసాక్షి) : వేసవి క్రీడా శిక్షణా శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ తెలిపారు.గురువారం పెద్దపల్లి మండలం రాఘవపురంలో కోచ్ వి.సురేందర్ శిక్షణలో నిర్వహించబడుతున్న హ్యాండ్ బాల్ శిక్షణా క్యాంప్ ను, సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో కోచ్ ఎండి అస్లాం శిక్షణలో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ సందర్శించి శిక్షణ శిబిరాల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఏ.సురేష్ మాట్లాడుతూ,స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా శిభిరాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు.ఈ శిక్షణా శిబిరంలో విద్యార్థినీ, విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు మద్దతుగా ప్రచారం

### చేసినబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



సుల్తానాబాద్,మే 09(జనం సాక్షి) మండలం లోని తొగర్రాయి గ్రామంలో గురువారం బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీల వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల సురేష్ రెడ్డి ప్రచారం చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి మరోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయడానికి ప్రతిఒక్కరు తమ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి గోమాస శ్రీనివాస్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు రాజన్న,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెల్లి శంకర్,నర్సింగోజు రమేష్, బీసీ మోర్చా అధ్యక్షుడు వడ్లకొండ మహేష్, ఎస్సీమోర్చా అధ్యక్షుడు ఇగురం రామస్వామి, కందుల శ్రీనివాస్, కొమ్మిడి కుమార్ రెడ్డి, పనగట్ల శేఖర్ మాస్టర్, గుండు వెంకటేష్, పాలకుర్తి శ్రీనివాస్, ఊట్కూరు నవీన్, గుండా రామకృష్ణ, వేణు, తదిగొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాసును గెలిపించాలని

### కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారం



సుల్తానాబాద్,మే 09( జనంసాక్షి) : బిజెపి పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గోమాస శ్రీని వాసు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చా లని సుల్తానాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో 205,206, బూత్ సుభాష్ నగర్ లో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ల నాగరాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా చూడాలంటే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాసును గెలిపించాలని కోరారు. దేశాన్ని రక్షించాలంటే నరేంద్ర మోడీ తోనే సాధ్యమని, తిరిగి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని , ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఈనెల 13న కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సలిగంటి కొమురయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్ లో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

సుల్తానాబాద్,మే 09(జనంసాక్షి) : పెద్దపల్లి పార్లమెంట్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకుడు గొర్రె వెంకటస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోట సురేందర్, కల్వల రాజు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంధం వెదజల్లుతున్న పూసాల రోడ్డు చికెన్ సెంటర్

### పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

### దుర్వాసనతో నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు వ్యాపారులు



సుల్తానాబాద్,మే 09(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్డులో గల చికెన్ సెంటర్ దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు వ్యాపారులు వచ్చే దుర్వాసనతో నరకయాతన అనుభవిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా జనావాసాలలో ఏర్పాటుచేసిన చికెన్ సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఆ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు, వ్యాపారులు ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి దాపురించింది.గతంలో ఇదే చికెన్ సెంటర్ ను సంబంధిత అధికారి సీజ్ చేసిన, నిర్వాహకుని లో మాత్రం మార్పు రాలేదు. రోడ్డు ప్రక్కనే చికెన్ సెంటర్ ఉండడంతో చికెన్ సెంటర్ వ్యర్థాలు శుభ్రత లేకుండా అందులోనే స్టోర్ చేయడం వల్ల దుర్గం దంతో, వాసన భరించలేక ఆ ప్రాంత పరిధిలోని ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కాగా చికెన్ అమ్మకాలను, సంబంధిత అధికారులు ఏమాత్రం పర్యవేక్షణ చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. చికెన్ వ్యర్థ పదార్థాలు కూడా ఎక్కడపడితే అక్కడ రోడ్డు ప్రక్కలనే పడ వేయడంతో, చికెన్ వ్యర్థాలు కుళ్లిపోయి వచ్చే చెడ్డ వాసనతో ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని చికెన్ సెంటర్లలో ఇదే తతంగం కొనసాగుతుంది. చికెన్ సెంటర్లలో కనీస పరిశుభ్రత పాటించకపోవడం తో చికెన్ కొనుగోలు చేయాలంటే ముక్కు మూసుకొని మరి చికెన్ కొనుగోలు చేసే పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వినియోగదారులకు నాణ్యమైన చికెన్ అందించేందుకు తగు చర్యలు తీసుకొని, దుర్గంధం వెలువడకుండా చికెన్ సెంటర్లు పరిశుభ్రత పాటించే విధంగా తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ తో పాటు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## బొంతకుంటపల్లి గ్రామంలో

### జోరుగా బిజెపి ప్రచారం

సుల్తానాబాద్,మే 09(జనంసాక్షి) : మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో గురువారం,భారతీయ జనతా పార్టీ 225 బూత్ లో ప్రచారం చేయడం జరిగింది. బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలను, కేంద్రం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల్ ఓబీసీ మోర్చాఅధ్యక్షులు వడ్లకొండ మహేష్ గౌడ్,సీనియర్ నాయకులు పసేడ్ల రాజు,బిజెపి నాయకులు కుందేళ్ళ సతీష్, గండి రాము ,పప్పు సంపత్ , శ్రావణ్ ,తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిర్భయంగా ఓటు వేయండి

### అండగా ఉంటాం

### ఎసిపి గజ్జి కృష్ణ

సుల్తానాబాద్,మే 08(జనంసాక్షి) : ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు పెద్ద ఆయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సుల్తానాబాద్ పోలీస్ కార్యాలయం నుండి కవాతును ఏసీపీ గజ్జి కృష్ణ హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల్లో పోలింగ్ బూతులలో సెంట్రల్ ఫోర్స్ భద్రత ఉంటుందని అన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ హెచ్చరించారు.తిరుపతి,ఏఎస్ఐ హనుమంతరావుతదితరులుపాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రేగడి

### మద్దికుంటలో బి ఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారం



సుల్తానాబాద్,మే 09(జనంసాక్షి) : బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గురు వారం మండలంలోని మద్ది కుంట గ్రామ ఉపాధి హామీ కూలీల వద్ద ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ ను ఆశీర్వదించాలని కోరారు. కొప్పుల ఈశ్వర్ గెలుపుతో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, పలు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ బోయిని రాజ మల్లయ్య, జిల్లా నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ అన్నెడి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ రమేష్ గౌడ్, బొజ్జ సతీష్, బోయిని శ్రీనివాస్, తడిగొప్పుల శ్రీనివాస్, ఇరవేణి ఐలయ్య, కోదాటి రాజ కొమురయ్య, బాలయ్య, అన్నెడి నిశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా అడ్ హాక్ కమిటీ

### అధ్యక్షునిగా వలస నీలయ్య



సుల్తానాబాద్,మే 09(జన ంసాక్షి) : పద్మశాలి సంఘం పెద్దపెల్లి జిల్లా అడ్ హాక్ కమిటీ జిల్లా చైర్మన్గా సుల్తానాబాద్ మున్సిపల్ పూసాల గ్రామానికి చెందినటువంటి అఖిలభారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామారపు మురళి ప్రకటించారు. వలస నీలయ్యతోపాటు ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో పెద్దపల్లి , పూసాల, పద్మశాలి సంఘం సభ్యులు దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే విజయ రమణారావు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వలస భాస్కర్, పెగడ కిషన్, వలస రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన వలస నిలయ మాట్లాడుతూ పద్మశాలి సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు.

# పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్న

## జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



**పెద్దపల్లి,మే 09(జనంసాక్షి) :** జూలపల్లి మండలంలోని పెద్దాపూర్, వెంకట్రావుపల్లి గ్రామాల శివారులో జరిగే ఉపాధి హామీ పనుల కూలీలు మరియు ఐకెపి సెంటర్ల వద్దకు మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఓటును అభ్యర్థించిన పెద్దపెల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి రఘువీర్ సింగ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు హామీ ఇచ్చిన కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయల తో పాటు తులం బంగారం, షాదీ ముబారక్, బతుకమ్మ చీరలు, ముస్లింలకు ఇచ్చే తోఫా, రైతుబంధు 15 వేల రూపాయలు, రైతు బీమా, కౌలు రైతులకు ఇస్తామన్న రైతు భరోసా, రైతు రుణమాఫీ, 4000 రూపాయల పెన్షన్, కెసిఆర్ కిట్టు, రైతులకు సరిగా అందుబాటులో లేని సాగునీరు, కోతలతో కూడిన విద్యుత్తు, ప్రతి మహిళకు ఇస్తామన్న 2500 రూపాయల మహాలక్ష్మి పథకం, ఇలా చెప్పుకుంటూ పోతే 420 దొంగ హామీలు ఇచ్చి దొడ్డిదారిన అధికారం చేజిక్కించుకుందని వీటన్నింటిని తెలంగాణ రైతాంగం తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ అవ్వలు అక్కలు, చెల్లెలు, తెలంగాణ అన్నలు, తమ్ముళ్లు, ఒకరకంగా చెప్పాలంటే పుట్టిన ప్రతిరుకు రఘు, సావనపల్లి లచ్చయ్య, కొండపల్లి నవీన్, పోల్సాని శ్రీనివాస్ రావు, రేషవేణి మల్లయ్య, దుగ్యాల వెంకట్రావు, ఆర్ సతీష్, కొమ్మ సతీష్, పర్లపల్లి నర్సయ్య, చింతకుంట సది, బడుగు సది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హమాలీ సోదరులు, రైతు కూలీలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన మహిళకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**గోదావరిఖని, మే 9, (జనంసాక్షి) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వేంనూరు గ్రామానికి చెందిన బోరె విజయను గురువారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జరుగుతున్న వైద్య చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. తనవంతు వైద్య సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**గోదావరిఖని, మే 9, (జనంసాక్షి) :**లింగపూర్ గ్రామంలో గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా కూలీలను, గ్రామాల ప్రజలను కలుస్తూ మే 13వ తేదిన కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్నప్పుడు బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలను నిండా ముంచారని, అదేకాకుండా ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు తిరుగుతున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం.వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం.స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం.ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ.ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం.రోజువారి కూలీ 400కు పెంచుతాం.మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల నాయకులు ఉపాధి హామీ కూలీలు, రైతులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపుకు సరిపడా వాహనాలను సిద్ధం చేయాలి

## అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

## రైస్ మిల్లుల వద్ద జాప్యం లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

**పెద్దపల్లి,మే 09(జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా వాహనాలను ఏర్పాటు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1,63,069 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, వీటిలో 1,61,539 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు.రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో



సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల ధాన్యం, రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు , తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నెలల లోనే కాంగ్రెస్ పై వ్యతిరేకత కాల్వ శ్రీరాంపూర్ ఎంపిపి నూనెటి సంపత్ యాదవ్

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,మే 09(జనంసాక్షి) :** కాల్వశ్రీరాంపూర్ మండలో ఆశన్న పల్లి,మడిపల్లి,మడిపల్లి కాలనీ, అంకంపల్లి, గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్ తో కలిసి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ హాయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు రెండు పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడినామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చివరి ఆయకట్టుకు సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారన్నారు గ్యారంటీ ల పేరు తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తుందన్నారు ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు నూనెటి కుమార్ యాదవ్ ,మాజీ సర్పంచ్ శిలారపు మల్లయ్య, మల్యాల మాజీ



సర్పంచ్,జక్కె రవి,గౌడ్, మాడిపల్లి సర్పంచి తీగల నాగరాజు సప్న,మడిపల్లి సర్పంచి రాణి మోహన్, కదురు రాజిరెడ్డి మాజీ ఉపసర్పంచి రిజ్వాన్,, స్వామి వివేక్ పటేల్ సురేష్ నర్సింగ్ నాగరాజు,ఆశన్నపల్లి యువత అధ్యక్షుడు కదురు గ్రామ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి




**పెద్దపల్లి,మే 09(జనంసాక్షి) :** భారత దేశ సార్వ భౌమత్వాన్ని కాపాడేందుకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు ముల్కల ప్రవీణ్ క్రైస్తవులకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్, రాష్ట్ర క్రైస్తవ సంఘాల జెఎసి కాంగ్రెస్ అభ్యర్థులకు సాంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపుకోసం నియోజక వర్గ క్రైస్తవులు కృషి చేయాలని అన్నారు. మరోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే బిజెపి రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు.ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఎన్నో సార్లు రాజ్యాంగంపై విషం కక్కారని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు అన్యాయం జరిగేలా బిజెపి మను సంస్కృతిని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. దేశంలో బిజెపిని ఓడించి లౌకిక పార్టీ కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. పెద్దపల్లిలో గడ్డం వంశీకృష్ణకు క్రైస్తవులంతా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సౌడమల్ల సన్నీ ఏడ్వర్ట్, జిల్లా అధ్యక్షులు బుద్దుల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మానస్ కుమార్, మాచర్ల అంజి, సిపిఐ పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బిజెపి అధికారంలోకి మూడోసారి రావడం ఖాయం

## పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ యాదవ్

**పెద్దపల్లి,మే 09(జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బిజెపి నాయకులు పెద్దపల్లి మండలంలోని బొంపల్లి మరియు గుర్రంపల్లి గ్రామాలలో ఉపాధి హామీకూలీల వద్దకు పోయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలు వివరిస్తూ పెద్దపెల్లి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వుకు ఓటు వేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధానమంత్రి చేయవలసిందిగా అభ్యర్థించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ యాదవ్ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పడాల శ్రీధర్ మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

